# మనస్తత్వం

రచన: "శార్వరి"

జ్ఞానమ్మ పాన్—సుపారీ వేసుకుంటుంటే జ్ఞాపకంవొచ్చింది తనారోజు ఒంటరిగా వున్నా దన్న సంగతి- రోజూ అదేవేళకు జానకి, సుంద రావు కూర్చుని యిద్దరూ ఏదోమధురస్మృతులను తలపోస్తు ఆకులు నములుతూ ఉండేవారు. కానీ ఆరోజు జానకి వొంటరిగానే గడపవలసి వచ్చింది.

జానకికి జీవితమంటే తెలియదు; కల్లకపటం ఎరగదు, సుందరావొచ్చి ఆమె జీవితంలో తొంగి చూచిందాకా ప్రపంచాన్నే ఎరగదు ఆమె నిజా నికి. అతనే తనంతటతను ఆమెను ఆమె సౌంద ర్యాన్ని ఆశించి, అపేక్షించి ఆమెను కోరితెచ్చు కున్నాడు. సుందర్రావు వసుధా అందమైనవాడు కావచ్చు. అయినా అతని అందాన్నిచూచి జానకి అతనితో రాలేదు. అతను చెప్పినమాటల్ని బట్టి అతను ప్రదర్శించిన అరచేతిలో స్వర్గాల్ని జూచీ వచ్చింది. అట్లా రావడంవల్ల జానక్కి శివకా మయ్యమీద ఎలాంటిద్వేషమూలేదు, సుందర్రావు తనలోని ప్రత్యేకతను గొప్పదనాన్నే వెల్లడించు కున్నాడు కానీ శివకామయ్యమీద లేనిపోని అప నిందల్ని మోపలేదు: అందువల్లనే అతనంటే జానక్కిప్రేమ జానక్కి ప్రస్తుతం సుందర్రావు మీద ఎంతప్రేమో, శివకామయ్యమీద అంతే యించుమించు. అయితే మొదటికిప్రేమ రెండోది. సానుభూతి. కారుణ్యం కావచ్చు.

జానకి తమ్మెనములుతూ పందిరిమంచం మీద పడుకొంది- ఎలెక్ట్రిక్ లైటు వెలుగుతూఉంది- ప్రక్కగా టేబిలుపైనుండి అగరొత్తుల వాసన ఘమాయించుతోంది. ఏదో పుస్తకంతీసి చదువు తోంది జానక్కి చదువొచ్చో రాదో తెలియదు. చదువుతోందో లేక బొమ్మలు చూస్తోందోమరి— అయితే ఇక్కడ మరో విషయంకూడా వుంది. చాలామంది అనుకుంటారు జానక్కి చదువురాక పోతే బూతుపత్రికలుచదవకపోతే ఎట్లాలేదివచ్చిం దని: అసలు దేశంలో పత్రికలంటూ ఉన్నాయని వాటిలో లేచిపోయివచ్చిన వాళ్లకథలు వుంటాయని ఆమెకుతెలీదు నిజానికి- పైగా ఆమెజీవితంలో చలంనిగాని, భరద్వాజ, జాదేశ్వరీ దేవుల్నిగాని కనీసం వారిరచనల్నిగాని ఎరగదుకూడా, అయినా సుందర్రావు పొత్తుకుదిరింది అదే చాలామందికి ఆశ్చర్యం, ఈపత్రికలు చదివేవాళ్లకి, అందుకనే జానకిజీవితం పత్రికల్లో కథారచయితల నాయకీ మణుల జీవితాలకే చాలా తేడాలున్నయ్.

జానకి బొమ్మలుచూస్తూనే నిద్రపోయింది ... లైటు వెలుగుతూనే ఉంది; పూదొత్తులు నుసి కారిపోయినయ్! చూస్తున్నపత్రిక గుండెలమీద పడిపోయింది.

'జానకీ!' అన్నారు బయటనుండి-

జానకి పలకదు-

మళ్లీ "జానకీ! జానకీ!" అని గట్టిగాపిలుపు.

జానక్కి కొంచం తెలివొచ్చింది-

"సుందర్రావు గారూ" అని పిలుపు-

జానకి వులిక్కిపడి లేస్తుంది ఈ అపరాత్ర ప్పుడు ఎవరూ జానకీఅని, సుందర్రావు గారూ అని పిలిచేది, ఎవరో అర్థంకాలేదు. గొంతు విన్నగుర్తు వుంది. మళ్ళీ జానకీ అని వినబడు తూంది.

ఎవరూ? అంటూ మంచందిగి పోయింది:

శివకామయ్య: ఎంత మారిపోయ్యాడు. జానక్కి ఆశ్చర్యం వేస్తోంది, మీరాఅంది గొంతు తడబడుతో-

అవును ఏం! అలా కంగారు పడతావేం" పద లోపలికి అంటూ యింట్లోకి నడుస్తున్నాడు శివ కామయ్య.

జానకి తలుపుగడివేసి అతన్ననుసరించింది.

అవును. శివకామయ్య అనుమానం తీరింది జానక్కి– అయితే యెందుకొచ్చినట్లు. ఎప్పుడూ రాలేదే ఇంతకుముందు యెప్పుడో నాలుగుసంవత్సరాలనాడు నెల్లూరులో తమ సొంతయింట్లో మాట్లాడి తిరిగి ఈనాడు చూస్తోంది. మనిషి బాగా మారిపొయ్యాడు. మనిషిమరికొంచం దృఢంఅయ్యాడు భారీగా కనిపిస్తున్నాడు కూడా.

ఏంచెయ్యాలో జానకికి అర్థం కావటంలేదు. ఆరావటం సుందర్రావు వున్నప్పుడే వస్తే ఎంత బావుండేది. అయినా అతనులేకుండా చూసుకొనే రావాలని వచ్చేడేమో? ఏం చేస్తాడో! ఒంటరిది! అవి తీరనిఅనుమానాలు కానీ శివకామయ్య తనను తీసుకు వెళ్ళటానికి రాలేదనిమాత్రం ఆమెకు తెలుసు ఎందువల్లనంటే శివకామయ్యకు అంత ధైర్యంలేదు. అయినా నాలుగు సంవత్సరాలనుండి తనకోసం రానివాడు, తనవూసే తలపోయనివాడు ఈనాడు తనకోసం వస్తాడనుకోవడం పొరపాటు.

శివకామయ్య సంచీ గోడకానించి కుర్చీలో కూచున్నాడు. జానకి మంచినీళ్లు తెచ్చిచ్చింది. శివకామయ్య మంచినీళ్లు త్రాగేలోపల జానకి తుండుగుడ్డలు తెచ్చిచ్చి "స్నానానికి లేవండి" అంది.

శివకామయ్య స్నానం చేశాడు. భోంచేశాడు. స్నానంచేసి భోంచేస్తున్నంత సేపూ జానకి శివకామయ్యను మాట్లాడించలేదు. అయనకూడా వడ్డించినన్ని తిన్నాడు మారు మాట్లాడకండా.

జానకి వంటిల్లుసర్ది వచ్చేసరికి శివకామయ్య కుర్చీలో కూచొనివున్నాడు. జానకి పక్కనే నిలబడి అంటూ "కులాసానా [illegible] గారూ" అంది.

ఆఁ కులాసాయే, నువ్వు మరీ చిక్కిపోతున్నావే? అన్నాడు శివకామయ్య.

ఆమాటతో జానకికి సిగ్గుపుట్టింది; తల వంచుకుని 'అత్తయ్య బావుందా' అని అడిగింది.

జానకిఅడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెపుతూనే వున్నాడు.

ఏడీ? అన్నాడు శివకామయ్య!

ఎవరూ? అంది జానకి.

అదే! సుందర్రావు గదూ. జ్ఞాపకంలేదు.... అవునా?

వూరికెళ్లారు? రేపొస్తారు! అంది

అంతే. కులాసాకబుర్లు పూర్తయినయ్! జానకి శివకామయ్యకు మంచం వేసింది. పక్క వేసింది మెత్తగా? శివకామయ్య నిద్రలోపడి ప్రపంచాన్ని మరచిపొయ్యాడు.

జానకికూడా రెండో మంచంమీద పడుకొని నిద్రపోయింది.

(ఒక రాత్రివేళ)

జానకీ? ఎవరో తలుపు తడుతున్న చప్పుడయింది. జానక్కి వెంటనే మెలకువవచ్చి తలుపు తీసింది.

సుందర్రావు - రేపొస్తానన్న సుందర్రావు యివ్వాళే వొచ్చాడు! జానక్కి భయంవేసింది— ఏం జరుగుతుందోనని సుందర్రావు స్నానంచేసి భోంచేస్తూ అడిగాడు 'ఎవరువారు' అని

ఆదే వారు—నెల్లూరునుండి వొచ్చారు అంది శివకామయ్యను వొదిలి శివకామయ్యను గౌరవంగా "వారు" అనిఅనటం మానుకోలేదు. అంచే అతనిమీద ఆమెకు ద్వేషం ఏమీ లేదు అసలు విషయం.

సుందర్రావు ఆవిషయం మరలా ప్రశ్నించలేదు ఎందుకొచ్చాడని గానీ ఎప్పుడొచ్చాడని గానీ. ఎప్పుడు వెళ్తావని గానీ ఏమీ అడగలేదు. నిద్ర [illegible]

సుందర్రావు భోజనం అయ్యేసరికి జానకి పందిరి మంచంమీద రోజులాగానే పక్క వేసింది.

సుందర్రావు భోంచేసి పాన్ వేసుకొని జానకిక్కీ కూడా ఇచ్చాడు. ఒకసారి వేసుకోటం అయినా జానకి అభ్యంతరం చెప్పలేదు.

జానకి బెడ్ లైట్ వేసి పక్కగా చాపవేసుకుని పండుకొంది. సుందర్రావు పందిరి మంచంమీద కొంచంసేపు పుస్తకం చదువుకొని నిద్రపోయి నాడు. శివకామయ్య ఘోరంగా నిద్రపోతున్నాడు ఈప్రపంచం ఏమైతే మనకెందుకు లెమ్మని.

(రాత్రి గడిచింది)

తెల్లవారి శివకామయ్య అలవాటు ప్రకారం చీకటితోనే లేచి బండికివెళదామని మంచంమీద కూచున్నాడు బీడీ వెలిగిస్తూ! అగ్గిపుల్ల వెలుగులో పందిరి మంచంమీద సుందర్రావు. చాపమీదజానకి కనిపించారు శివకామయ్యకు.

ఎందుకో శివకామయ్యకు భయం పుట్టింది—తననుచూసి సుందర్రావు ఏమనుకొన్నదీ వూహించలేకపోయాడు. అతనులేకండా అతనింట్లో ప్రవేశించటం. అంతా అయోమయంగా ఉంది శివకామయ్యకు.

జానకి నిశ్చింతంగా నిద్రపోతో ఉంది. శివకామయ్య నిద్రపోతున్న జానకివైపు తిరిగి "వొస్తా వొస్తా" అని లోపల్లోపల అనుకుని సంచీతీసుకుని రైలుకోసం పరుగెత్తాడు.

తెల్లవారి జానకి, సుందర్రావు నిద్రలేచేసరికి మంచంమీద శివకామయ్య కనిపించలేదు.

ఏడీ? అన్నాడు సుందర్రావు.

ఎవరూ? అంది.

అదే! శివకామయ్య!

అప్పుడు చూపింది మంచంవేపు. లేదు కామయ్య. గోడపక్కన సంచీలేదు!

వెళ్లాడా ఏం? అన్నాడు సుందర్రావు జానకివేపుచూసి నవ్వుతో, జానకి నవ్వింది.

'ఎంకిధోరణిలో'

## పండువెన్నెల....నాలచ్చి

★ మంత్రిప్రగడ భావనారాయణ ★

మలుపులో నాలచ్చి యలుకుడినగానె
కలుపురీ కొడిలేసి గట్టుజేరేను॥ మలుపు॥ 1
చెంతలచ్చున్నచో చిటికెలసిరంత
తోడి నింపెధ మిరపతోటంత నేర్పుగా॥ మ॥ 2

* * *

లచ్చిలేని పళ్లు రంజిగారాయిగా
చేయుపని చేకాలై చేపట్టుచేనులో॥ మ॥ 3
లచ్చిలేనీ దేహ లక్షణాలన్నీని
విసిగించి విసిగించి కసరి కొట్టుచునుండు॥ మ॥ 4

* * *

పండువెన్నెల దోచుకొందీ నావళ్ళు
ఎండి మండుచు కాలుతోందీ॥ పండు॥
అష్టమీ చంద్రయ్య కావరించే మబ్బు
సీదలో నాలచ్చి నిలువపలెనన్నాది॥ పండు॥ 1

* * *

మద్దు బుర్రలా కూరుచుందీ. నాపాట
జిడ్డులో పొర్లాడుతోందీ
ఎంతగోకిన గడ్డియీ బుంగనింపదూ,
పంతాన నాయాశ పారిపోయిందేమొ. పండు॥ 2

* * *

యీవేళ నాపాటలోనా అడ్డుగా
కావలున్నది గొప్పదుబ్బూ,
రావచ్చు నాలచ్చి రాతిరికి కోయిలా;
గావుకేకలు మానినావు కావేమమ్మ॥ పండు॥ 3

* * *

రతనాల నాలచ్చి లేసీ నంజాచి;
మతిలేని నవ్వు లేలయ్యా!
నా సర్వబలగాలు నమ్ము మోసాలాయె;
దోపాలతోగాలి తొంగిచూపులుచూచె॥ పండు॥ 4

(నా "అచ్చిపాటలు" లోనివి)

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Madras
Editer & Published by V. KALIDAS, at 12, Thambu Chetty Street